## అంతర్జాతీయ క్రికెటర్లుగా ఎదగాలి..

- క్రికెట్ అంటే నాకు కూడా ఎంతో ఇష్టం
- ప్రముఖ ఇ.ఎన్. టీ. వైద్యులు డాక్టర్ ఎంజీవీ ప్రవీణ్



4


# కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )

ఆదివారం 23 ఫిబ్రవరి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


## విద్యార్థులను బలిపీఠం ఎక్కిస్తున్న
# శ్రీ చైతన్య కళాశాలలు

- శ్రీ చైతన్య విద్యాసంస్థల అనుమతులను రద్దు చేయాలి
- యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి...
- తక్షణమే అరెస్టు చేయాలని పీడీఎస్ యూ డిమాండ్





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

విద్యార్థులకు బంగారు భవిష్యత్తును బలిపీఠం ఎక్కిస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలను రద్దుచేసి విద్యార్థుల కుటుంబాలకు న్యాయం చేయాలని జి మస్తాన్ పిడిఎస్‌యు ఖమ్మం జిల్లా ప్రధాన జిల్లా కార్యదర్శి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఇరుప రాజేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖమ్మంలోని శ్రీ చైతన్య కళాశాలలో విద్యార్థిని మృతి చెందిన ఘటనపై వారు పాల్గొని మాట్లాడుతూ.. పిడిఎస్యు తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నేడు ఖమ్మం జిల్లాలోని శ్రీ చైతన్య కళాశాల ఎదుట నిరసన ర్యాలితో కళాశాల ముందు నిరసన వ్యక్తం చేస్తున్న పిడిఎస్‌యు నాయకుల ను అక్రమంగా అరెస్టు చేసి టూ టౌన్ పోలీస్ స్టేషన్కు మిగతా 2లో..

## చివరి వరకు పోరాడితే
## గెలుపు సులువే...

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- టెన్నిస్ క్రీడ మనిషిలోని నైపుణ్యతను, క్రీడాస్ఫూర్తిని చాటుతుంది
- ఆల్ ఇండియా ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్‌ను టాస్ వేసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్

5





## బీసీలకు అన్యాయం చేయకండి..

- ఎంపీ రవిచంద్ర ఉద్వేగ ప్రసంగం

3



5

## నూనె గింజల ఎగుమతి చేసే రాష్ట్రంగా ఎదుగుదాం

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం చేయూత...

- నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాహాయం



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

జనగాం రాందాస్ మరణ వార్త తెలిసిన వేంటనే నగర నాయి బ్రాహ్మణ సంఘం ఐక్య వేదిక అధ్యక్షుడు యలమందల జగదీష్ , కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాస్ సంఘటన గురించి పోలీస్ అధికారులతో మాట్లాడి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని చెప్పి , రాందాస్ మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం వారి స్వగ్రామానికి తరంచేందుకు అంబులేన్స్ ను ఏర్పాటు చేసి రాందాస్ కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. తిరుమలాయపాలెం మండలం మహ్మదాపురం గ్రామనికి చెందిన జనగాం రాందాస్ వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద బార్బర్ షాపులో పనిముగించుకొని తన స్వగ్రామమైన మహ్మదాపురం వెళుతుండగా రాత్రి సుమారు 10 గంటల సమయంలో తిరుమలాయపాలెం సమీపం కొక్కిరేణి క్రస్ రోడ్డు వద్ద వరంగల్ వైపు నుండి ఖమ్మం నుండి వస్తున్న గుర్తు తెలియని వాహనం వేగంగా డికొట్టడంతో జనగాం రాందాస్ అనే వ్యక్తి అక్కడిక్కడే మృతి చెందాడు . విషయం తెలుసుకున్న నగర నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్య వేదిక అధ్యక్షుడు యలమందల జగదీష్ , కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాస్ , నంద్యాల నరసింహారావు , సురభి సైదులు , శ్రీరాముల సైదులు , శ్రీపతి రామనాథం , శ్రీరాముల విజయ్ , సురభి సందీప్ , యలమందల శ్రీను , గొల్లపుడి ఉపేందర్ , రాందాస్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు.

## క్రీడలకు సమయం కేటాయించాలి: టి.సునీల్ రెడ్డి



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో ఈరోజు నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా స్థాయి పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా జిల్లా యువజన మరియు క్రీడల అధికారి టి సునీల్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా సునీల్ రెడ్డి మాట్లాడుతూ... యువత ఆటల పట్ల ఆసక్తి చూపాలని సోషల్ మీడియా మొబైల్స్ వంటి వాటికి దూరంగా ఉండాలని చెడు వ్యసనాలకు బానిసలుగా మారి యువత నిర్వీర్యం అవుతుందని మైదానం లో ఆటలు ఆడటం వలన శారీరక మరియు మానసిక ఉల్లాసం ఉంటుందని తద్వారా సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు. అనంతరం జిల్లా స్థాయిలో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. నెహ్రూ యువ కేంద్ర అకౌంట్ ఆఫీసర్ కమరతపు భాను చందర్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోని 4 బ్లాక్ లలో విజేతలుగా నిలిచిన వారిని జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని వారి మధ్య పోటీలు జరుగుతాయని తెలియచేశారు. బహుమతి ప్రదానోత్సవం సందర్భంగా యువజన సంఘాల సమితి అధ్యక్షుడు కోడిరెక్క ఉమా శంకర్ మాట్లాడుతూ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఆటలను ప్రోత్సహిస్తున్న నెహ్రూ యువ కేంద్ర వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. యూత్ క్లబ్ లను మరింత ప్రోత్సహించాలని ప్రతీ గ్రామంలో యూత్ క్లబ్ ల ఆధ్వర్యంలో మరింత సేవలు కొనసాగించాలని స్వచ్ఛందంగా యువత ముందుకొచ్చి యూత్ క్లబ్ లను స్థాపించాలని కోరారు. ఈ సందర్భంగా బహుమతులు గెలుచుకున్న యూత్ క్లబ్ లకు శుభాకాంక్షలు తెలియచేశారు.

# విద్యార్థులను బలిపీఠం ఎక్కిస్తున్న శ్రీ చైతన్య కళాశాలలు

(మొదటి పేజీ తరువాయి..)

తరలించడాన్ని ఖండిస్తున్నామని అన్నారు, విద్యార్థుల ఆత్మహత్యలతో విద్యాసంస్థలను నడిపిస్తున్న శ్రీ చైతన్య యాజమాన్యం ఖబర్దార్, ర్యాంకుల పేరుతో విద్యార్థులను గంటల కొలది స్టడి హవర్స్ పెట్టి శారీరకంగానూ, మానసికం గానూ విద్యార్థులను ఒత్తిళ్లకు గురిచేస్తూ వేధిస్తున్నారు, ర్యాంకులు ఉద్యోగాలు వస్తాయని ఆశతో తల్లిదండ్రులు శ్రీ చైతన్య కళాశాలలోకి పంపిస్తే, చట్టానికి విరుద్ధంగా విద్యాసంస్థలు నడిపిస్తూ లక్షల్లో ఫీజులు వసూలు చేస్తూ , విద్యార్థులను ఒత్తిళ్లకు గురి చేస్తూ వేధిస్తున్నారు , ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుని అధిక ఫీజులు వసూలు చేస్తున్న, శ్రీ చైతన్య, నారాయణ లాంటి కార్పొరేట్ విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలని వారు అన్నారు. ఆత్మహత్యలన్నీ కూడా ముమ్మాటికి శ్రీ చైతన్య &



కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న హత్యలే .శ్రీ చైతన్య విద్యాసంస్థలను గుర్తింపు రద్దు చేయాలని విద్యార్థుల ప్రాణాలను కాపాడాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించా లని లేనిపక్షంలో పిడిఎస్యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని వారు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా నాయకులు సాగర్ సంపత్ రవికుమార్ గాంధీ ఉదయ్ నవీన్ ఉదయ్ పాల్గొన్నారు..

# కృత్రిమ మేధస్సు ఒక చారిత్రిక విప్లవం

- ఐఎఎల్ శిక్షణా తరగతుల్లో వక్తలు

**ఖమ్మం లీగల్, కెరటం న్యూస్ ప్రతినిధి**

ప్రపంచంలో నూతన ఒరవడి సృష్టిస్తున్న కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్) (ఏఐ)తో న్యాయ వ్యవస్థలో చారిత్రిక విప్లవం రానుందని హైకోర్టు న్యాయవాది బిక్కా భగత్ సేన్ , సీనియర్ న్యాయవాది గంటా విద్యాసాగర్ రెడ్డి తెలిపారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) ఖమ్మంజిల్లా సమితి ఆధ్వర్యంలో శనివారం స్థానిక డిపిఆర్సిలో న్యాయవాదులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులను జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి కె. ఉమాదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉమాదేవి మాట్లాడుతూ న్యాయవాదులు నిత్యం అధ్యయనం చేస్తూ వృత్తిపరమైన నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని పెరిగిన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. న్యాయవాదులు నిత్యం విద్యార్థులేనన్న వాస్తవాన్ని గుర్తెరగాలని ఆమె తెలిపారు. బిక్కి భగత్సేన్ కృత్రిమ మేధస్సుపై మాట్లాడుతూ ప్రస్తుతమున్న సాంకేతిక పరిజ్ఞానంతో న్యాయవాదులు పోటీపడాలంటే కృత్రిమ మేధస్సు చాలా - అవసరం అన్నారు. జూనియర్ న్యాయవాదులకు న్యాయ వ్యవస్థలోని ప్రాథమిక దశ నుంచి తుది దశ వరకు కృత్రిమ మేధస్సు వివిధ కేసులలో వాదనలకు ఉపయోగపడుతుందన్నారు. సీనియర్ న్యాయవాది గంటా -విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన మూడు చట్టాలలో భారతీయ సాక్ష అధినియం (బిఎస్ఏ) అతి ముఖ్యమైందన్నారు. కొత్తగా వచ్చిన ఇన్ఫార్మేషన్ టెక్నాలజీకి అనుగుణంగా ఈ చట్టాలలో మార్పులు చేశారని ఇప్పుడు నేరస్తులు తప్పించుకోవడానికి అవకాశం లేదన్నారు. గతంలో ఉన్న ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ 1972 స్థానంలో బిఎస్ఏను తీసుకు వచ్చారని ఇప్పుడు సమాజంలో మార్పులకు అనుగుణంగా చట్టంలో మార్పులు చేయడం






జరిగిందన్నారు. పాత చట్టంలోని లోసుగులను నేరస్తులు అనుకూలంగా మార్చుకుని బయట పడేవారని ప్రస్తుత చట్టంలో అటువంటి అవకాశం లేదని విద్యాసాగర్రెడ్డి తెలిపారు. క్రాస్ ఎగ్జామినేషన్ అనేది ఒక రోజులో -వచ్చే విద్య కాదని అనునిత్యం సాధన చేయడం వల్ల వృద్ధి చెందుతుందన్నారు. సాధన లేకుండా న్యాయవా ద వృత్తిలో కొనసాగం కష్టమవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయమూ ర్తులు వెంపటి అపర్ణ, ఎస్సి, -ఎస్టి కోర్టు న్యాయమూర్తి దేవినేని రాంప్రసాదరావు, ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి అర్చనాకుమారి, మహిళా కోర్టు న్యాయమూర్తి వాసుకుల శీనయ్య, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కల్పన, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి బెక్కం రజని, తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు దుస్సా జనార్ధన్, ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్. శ్రీనివాస్, ఐఏఎల్ సీనియర్ నాయకులు పోట్ల మాధవరావు, పెమ్మసాని పట్టాభి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్కె లతీఫ్, ఒరుగంటి శేషగిరి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుంకర సత్యనారాయణ, బాగం - మాధవరావు, ఐఏఎల్ నాయకులు నవీన్, తెల్లపోలు వెంకట్రావు, ఇమామలి, ఉమామహే శ్వరరావు, జివి లక్ష్మి నారాయణ, కె. శరత్బాబు, పెద్ద సంఖ్యలో న్యాయవాదులు పాల్గొన్నారు.

# బీసీలకు అన్యాయం చేయకండి..

- **ఎంపీ రవిచంద్ర ఉద్వేగ ప్రసంగం**

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు బీసీలకు తీరని అన్యాయం చేస్తున్నాయని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆందోళన వ్యక్తం చేశారు.స్వాతంత్ర్యం సిద్ధించి 80ఏండ్లు సమీపిస్తున్నా కూడా బీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ, చట్టసభలలో రిజర్వేషన్స్ లేకపోవడం తీవ్ర బాధాకరమన్నారు. హైదరాబాద్ మియాపూర్ సత్యభారతి కన్వెన్షన్ హాలులో శనివారం జరిగిన మున్నూరుకాపు,కాపు ప్రతినిధుల సమావేశానికి ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన ఉత్తేజిత ప్రసంగం చేస్తూ, బీసీలు తమ న్యాయమైన హక్కుల సాధనకు,రాజ్యాధికారంలో జనాభా దామాషా ప్రకారం వాటా దక్కించుకునేందుకు సమరశీల పోరాటాలకు సిద్ధమవ్వాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.దేశ జనాభాలో 50 శాతానికి పైగా ఉండి కూడా అన్ని రంగాలలో అన్యాయానికి గురి కావడం శోచనీయమన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 2014లో ఒకే ఒక రోజు జరిపించిన సమగ్ర కుటుంబ సర్వే (%ూఖూ%) దేశంలోని అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందినదని ఎంపీ రవిచంద్ర చెప్పారు.ఆ రోజు దేశ విదేశాలలో నివసిస్తున్న తెలంగాణ వాళ్లు తరలివచ్చి సర్వేలో భాగస్వాములైన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. శాస్త్రీయంగా, సమగ్రంగా, అర్థవంతంగా %ూఖూ% జరిగిందని,అందుకు భిన్నంగా రేవంత్ రెడ్డి బోగస్ సర్వే చేయించారని పేర్కొన్నారు.పదేళ్ల కాలంలో జనాభా 13.5% పెరుగుతుందని,ఆ లెక్కన చూస్తే తెలంగాణ జనాభా 4 కోట్ల 30 లక్షలు ఉంటుందని ఎంపీ



వద్దిరాజు తెలిపారు.అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం జరిపించిన సర్వేలో 3 కోట్ల 70 లక్షలు మాత్రమే చూపించడం క్షమించరాని తప్పు అని ఆయన మండిపడ్డారు.రాష్ట్రం మొత్తం జనాభాను,మున్నూరుకాపులతో పాటు బీసీలలోని అన్ని కులాల జన సంఖ్యను తక్కువ చేసి చూపి అణచివేసే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.ఈ విషయంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ లు వెంటనే స్పందించి బీసీల పక్షాన గట్టిగా నిలబడి ముఖ్యమంత్రిని నిలదీయాలని, లేనిపక్షంలో భవిష్యత్ తరాలు క్షమించవని స్పష్టం చేశారు.రీసర్వేను 3.1% మాత్రానికే పరిమితం చేయకుండా,ప్రజలందరిని భాగస్వాములను చేయాలని ఎంపీ రవిచంద్ర డిమాండ్ చేశారు.ఇందుకోసం పీసీసీ అధ్యక్షుడు మహేష్,మంత్రి పొన్నం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై వత్తిడి పెంచాల్సిందిగా సలహా ఇచ్చారు.ఏపీలో పవన్ కళ్యాణ్ ప్రబల రాజకీయ శక్తిగా ఎదిగారని,మన రాష్ట్రంలో కూడా గణనీయమైన సంఖ్యలో ఉన్న మున్నూరుకాపులం బీసీలలోని ఇతర కులాల వారితో స్నేహపూర్వకంగా ముందుకు సాగుతూ



రాజ్యాధికారం వైపు అడుగులేద్దామని ఎంపీ రవిచంద్ర పిలుపునిచ్చారు. అవసరమైన ప్రతి సందర్భంలో మనం సంఘటిత శక్తిని ప్రదర్శించాలని,ఐకమత్యమే బలం అని గుర్తు చేసుకుంటూ ముందుకు సాగుదామన్నారు.చట్టసభలలో 33%, స్థానిక సంస్థల ఎన్నికలలో 42 % రిజర్వేషన్స్, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ సాధనకు,బోగస్ సర్వే నివేదికను తిప్పికొడుతూ మార్చి చివరి వారంలో లేదా ఏప్రిల్ నెలలో మున్నూరుకాపుల భారీ బహిరంగసభ జరుగుతుందని ఎంపీ వద్దిరాజు తెలిపారు.ఈ సమావేశంలో "జై మున్నూరుకాపు జైజై మున్నూరుకాపు","జై కాపు జైజై కాపు","వర్థిల్లాల్లి వర్థిల్లాల్లి మున్నూరుకాపు,కాపుల ఐక్యత వర్థిల్లాలి"అనే నినాదాలు మిన్నంటాయి. తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి రాంమోహన్,ప్రముఖ జర్నలిస్ట్ చందు జనార్థన్, ఐఆర్ఎస్ రిటైర్డ్ అధికారి మంగబాబు,మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య తదితర ప్రముఖుల ఆధ్వర్యాన ఏర్పాటైన ఈ సమావేశంలో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రముఖులు ప్రసంగించారు.

# పాలనకు మతం రంగు పూస్తున్న బిజెపి

- **లౌకికవాద భవితవ్యం ప్రశ్నార్థకం**
- **సాగర్ జలాల్లో తెలంగాణ వాటా దక్కాల్సిందే**
- **సిపిఐ సమావేశంలో భాగం**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

బిజెపి పాలనకు మతం రంగు పుస్తుందని ప్రతి దానిని మతం కోణంలోనే చూస్తుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ఆరోపించారు. మతాన్ని బూసిగా చూపి రాజకీయ ఎజెండాగా మార్చుకుని బిజెపి లబ్ది పొందాలని చూస్తుందని ఆయన తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఖమ్మం, వైరా, పాలేరు, మధిర నియోజక వర్గాల సమావేశం శనివారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో జరిగింది. మిడికంటి చిన్న వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో హేమంతరావు మాట్లాడుతూ మోడీ పదేళ్ల పాలనలో ప్రజల మధ్య మతపరమైన విభజన తీసుకు రావడంలో బిజెపి దాని అనుబంధ సంస్థలు సఫలీకృతమయ్యాయని ఆయన తెలిపారు. మెజార్టీ, మైనార్టీ పద్దతిలో బిజెపి వ్యవహరిస్తుందని ఇదే పద్దతి కొనసాగితే భవిష్యత్తులో దేశంలో శాంతి కొరవడుతుందని ఆయన అన్నారు. పాలనకు మతం రంగు పూయడం వల్ల లౌకికవాద భవిష్యత్తు




ప్రశ్నార్థకమవుతుందన్నారు. కార్పొరేట్లు సంపన్న వర్గాలు మినహాయించి మరో వైపు చూసే ఆలోచనలో బిజెపి లేదన్నారు. పెరుగుతున్న ఆర్థిక అంతరాలు, మత భావన దేశ ఐక్యతను ప్రశ్నార్థకం చేసే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ఆర్థికంగా భారత్ వెలుగుతుందని చెబుతున్న బిజెపి పాలనలో ఉపాధి కల్పన రంగాలు వట్టిపోయాయని వ్యవసాయ రంగం కూనరిల్లుతుందని చిన్నతరహా పరిశ్రమలు మూతపడ్డాయని కేవలం కార్పొరేట్ సంస్థలు మాత్రమే పురోగతిలో ఉన్నాయని ఆయన అన్నారు. కృష్ణా జలాల విషయంలో తెలంగాణ వాటాకు ఇబ్బంది జరిగితే భారత కమ్యూనిస్టు పార్టీ సహించదన్నారు. కృష్ణా జలాలను తెలంగాణ భూములకు మళ్లించాలని చారిత్రక పోరాటాలు నిర్వహించిన ఘన చరిత్ర సిపిఐదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రైతు భరోసా విషయంలో రైతులను గందరగోళానికి గురి చేస్తున్నారని అనుమానాలకు తావివ్వకుండా ప్రతి రైతుకు రైతు భరోసా అందించేవిధంగా చర్యలు తీసుకోవాలని హేమంతరావు కోరారు. ఆయకట్టు చివరి భూములకు సాగర్ జలాలను అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, కొండపర్తి గోవిందరావు, ఏపూరి లతాదేవి, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు అజ్మీర రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నేడు కేవీపీఎస్ పాలేరు డివిజన్ సదస్సు

- **హాజరుకానున్న జాన్ వెస్లీ**



**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్ ప్రతినిధి**

మండలంలోని నాయుడుపేట బైపాస్ వద్ద గల రామ్ లీలా ఫంక్షన్ హాల్ లో నేడు కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి కేవీపీఎస్ పాలేరు డివిజన్ సదస్సు నిర్వహిస్తున్నట్లు కేవీపీఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి నందిపాటి మనోహర్, జిల్లా నాయకులు బండి రమేష్ తెలిపారు.రామ్ లీలా ఫంక్షన్ హాల్లో జరుగుతున్న ఏర్పాట్లను శనివారం వారు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్ల అవుతున్న దేశవ్యాప్తంగా అట్టడుగు వర్గాలపై,దళితులపై దాడులు,వివక్ష నేటికి కొనసాగుతుందని ఆవేదన వ్యక్తంచేశారు.కుల వివక్షను రూపుమాపేందుకు కేవీపీఎస్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. డివిజన్ సదస్సుకు కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్ వెస్లీ ముఖ్యఅతిథిగా హాజరవుతారని నియోజకవర్గంలోని దళితులు అధిక సంఖ్యలో హాజరై సదస్సును జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు పాపిట్ల సత్యనారాయణ,కొమ్ము శ్రీను,నందిగామ కృష్ణ, పొన్నెకంటి సంగయ్య,మండల అధ్యక్ష,కార్యదర్శులు అరేంపుల ఉప్పలయ్య,వెంకట్రావు,ఏటుకూరి ప్రసాద్ రావు,కుమ్మరికుంట్ల శ్రీను,సాగర్,కస్థల ఆంటోనీ,నూకలు బాలరాజు, కుక్కల సైదులు,కత్రం ఉపేందర్, ఎల్.సైదులు,పడిశాల లక్ష్మణ్,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఖమ్మంలో ఉదయసాహితి సమావేశం

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఉదయసాహితి, సాహిత్య వికాస వేదిక తెలంగాణ రాష్ట్ర సర్వ సభ్య సమావేశం ఈనెల 23నఆదివారం ఖమ్మం లోని బోడేపూడి విజ్ఞాన కేంద్రం లో నిర్వహించనున్నట్లు సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వురిమళ్ల సునంద శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. సంస్థ రాష్ట్రగౌరవ అధ్యక్షులు దాస్యం సేనాధిపతి, రాష్ట్ర అధ్యక్షులు శ్రీదాస్యం లక్ష్మయ్య, వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొనే ఈ సమావేశం లో ఏడాది కార్య క్రమాల సమీక్షతో పాటు నూతన కార్యవర్గాల ఎంపిక ప్రకటన ఉంటుందని సునంద తెలియజేశారు.

**నేటి కవిత ఆత్మీయ సమ్మేళనం**

ఉదయసాహితి సంస్థ అంతర్జాల వేదికగా నిర్వహిస్తున్న నేటికవిత ఐదవ ఆత్మీయ సమ్మేళనం ఖమ్మం లోని బోడేపూడి విజ్ఞాన కేంద్రం లో ఈనెల 23 న నిర్వహిస్తున్నట్లు ఉదయసాహితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వురిమళ్ల సునంద తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నేటికవిత సమూహ సభ్యులు ఈ సమ్మేళనానికి హాజరువుతున్నారని సునంద తెలిపారు. అర్హులైన కవులకు కవితా భూషణ, కవితా విభూషణ, సహస్ర కవితా స్ఫూర్తి అవార్డులతో సత్కరించునున్నట్లు ఆమె తెలిపారు.

## నాగమణి మృతికి ఎంపీ రవిచంద్ర సంతాపం

**ఖమ్మం, కెరటం న్యూస్**

ముదిగొండ మండల మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ సతీమణి నాగమణి ఆకస్మిక మరణం పట్ల రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర దిగ్భ్రాంతి చెందారు. ఆమె మరణం పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. దు:ఖ సాగరంలో ఉన్న కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. హరిప్రసాద్, కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని.. మనో నిబ్బరం కలిగించాలని భగవంతుడిని ప్రార్థించారు.

## సామినేని నాగమణికి ఘన నివాళులు...

- బీఆర్ఎస్ ముఖ్య నేతలు ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర, లింగాల





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం మేడేపల్లి గ్రామం లో ముదిగొండ మండల మాజీ ఎంపిపి సామినేని హరిప్రసాద్ సతీమణి శ్రీమతి సామినేని నాగమణి నేడు తెల్లవారుజామున ఆకస్మికంగా గుండెపోటుతో మృతి చెందారు. వారి పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేసిన ఎమ్మెల్సీ & ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, ముదిగొండ మండల పార్టీ అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మా రెడ్డి, చింతకాని మండల పార్టీ అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య, నాయకులు ముత్యాల వెంకటప్పారావు, బంక మల్లయ్య, పచ్చా సీతారామయ్య, మీగడ శ్రీనివాస్, శంకర్, పొట్ల ప్రసాద్, బిక్షం, రాము, మంకెన రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## నరసింహులగూడెం ఎత్తిపోతల పథకానికి మహర్దశ



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

కూసుమంచి మండలంలోని నరసింహులగూడెం ఎత్తిపోతల పథకం ఫేస్ 2 లో పంటను సాగు చేస్తున్న రైతుల కష్టాలు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో తీరనున్నాయి.మండలంలోని కిష్టాపురం, తురకగూడెం, కూసుమంచి గ్రామాల్లో పలు రకాల పంటలను సాగు చేస్తున్న రైతులు సాగు నీరు లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో యువజన కాంగ్రెస్ నాయకులు చెన్న వెంకటరమణ ద్వారా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా స్పందించిన ఆయన నీటి పారుదల శాఖ అధికారులతో మాట్లాడి సమ స్యను వెంటనే పరిష్కరిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. తక్షణమే నీటి పారుదల శాఖ ఇంచార్జీ డిఈ బాణాల రమేష్ రెడ్డితో మాట్లాడి త్వరితగతిన రైతులకు నీరు అందించేలా కృషి చేయాలని సూచించారు.దీనిలో భాగంగా మంగళవారం సాయంత్రం లోగా విద్యుత్ సమస్యను పరిష్కరించి సాగు నీరు అందించాలని అధికారులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు భారీ వెంకటేశ్వర్లు, నెల్లూరి శ్రీనివాస్, ఆదెపు గురప్ప,భారీ వీరాస్వామి, ఆదెపు ఉపేందర్, భారీ శేఖర్,ఆదెపు వినోద్,భారీ సాయి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ క్రికెటర్లుగా ఎదగాలి..

- క్రికెట్ అంటే నాకు కూడా ఎంతో ఇష్టం
- ప్రముఖ ఇ.ఎన్. టీ. వైద్యులు డాక్టర్ ఎంజీవీ ప్రవీణ్

**వనం నాగయ్య, కెరటం న్యూస్**





నేటి యువత క్రికెట్ క్రీడలో అంతర్జాతీయ స్థాయి గుర్తింపు కోసం కృషి చేసినపుడే మీయొక్క గ్రామం కూడా గుర్తింపు వస్తుందని తద్వారా క్రీడలకు ప్రాధాన్యత పెడుతుందని ప్రముఖ చెవి, ముక్కు, గొంతు, వైద్య నిపుణులు డాక్టర్ ఎంజీవీ ప్రవీణ్ అన్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లా కేంద్ర ంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో రాజీవ్ మెమోరియల్ టోర్నమెంట్ 17వ ట్రోఫీ పేరుతో కొనసాగుతున్న సీనియర్ క్రికెట్ క్రీడాకారుల మ్యాచ్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.. ప్రస్తుత గ్రామీణ క్రీడాకారులే రేపటి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చి దిద్దబడాలని ఆయన ఆకాంక్షించారు..భవిష్యత్ లో మన దేశం తరపున కూడా అదే విధంగా యువత కృషి చేయాలని ఆయన అభిలషించారు... ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాము చదువుకునే రోజుల్లో నుంచి నేటి వరకు తాము కూడా క్రీడా ప్రేమికులమేనని, యువత క్రికెట్, ఇతర జాతీయ స్థాయి క్రీడలలో చురుకుగా పాల్గొంటేనే అన్ని రంగాల్లోనూ రాణించవచ్చు అని ఆయన ఉద్ఘాటించారు. క్రీడాస్ఫూర్తితోఆడుతూ..పలువురికి ఆదర్శంగా నిలువాలని కోరారు.. ఖమ్మం అర్బన్, తల్లాడ, నేలకొండ పల్లి , కొత్తగూడెం రూరల్, మ్యాచ్ లను ఆయన ప్రారంభించారు. తొలుత ముఖ్యఅతిథులకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకు లు మహమ్మద్ మతీన్, జర్నలిస్ట్ జానిపాషా, సీనియర్ క్రీడాకారిణి అంజలిలు,పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. గెలుపొందిన విజేతలకు బాబురావు జ్ఞాపకార్థంగా రూలింగ్ ట్రోఫీని అందజేయ బడుతుందని మతీన్ పేర్కొన్నారు.. తెలంగాణ జిల్లాల క్రికెట్ అసోసియేషన్ సౌజన్యంతో జరిగే టోర్నమెంట్‌కు నిర్వాహకులు మహమ్మద్ మతీన్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈమేరకు నిర్వాహకులు మతీన్ ముఖ్య అతిథులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. ఈకార్యక్రమంలో సిద్దు, నాగేశ్వరరావు జావేదు ఇబ్రహీం, వెంకటేష్, యువ అంపైర్లు తదితరులు పాల్గొన్నారు..

**క్రీడా పోటీల వివరాలు..**

సెమీఫైనల్ కు చేరిన కల్లూరు,నేలకొండపల్లి, మణుగూరు, ఖమ్మం అర్బన్ జట్లు..

# విద్యార్థుల ప్రాణాలు పోతున్నా పాటించుకోని సీఎం

- పి. డి. ఎస్. యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నారాయణ, శ్రీచైతన్య కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలకు కొ మ్ము కాస్తుందని పి డి ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్, జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ లు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించారు. రాష్ట్రంలో నిబం ధనలకు విరుద్ధంగా అనుమతి లేకుండానే ముందస్తు అడ్మిషన్లు జరుపుతున్న విద్యార్థుల ప్రాణాలు పోతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోకపోవడం విస్మయం కలిగిస్తుందని ప్రోగ్రెస్సివ్ డెమోక్రటిక్ స్టూడెంట్స్ యూనిటీ పి డి ఎస్ యూ రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా పి. డి. ఎస్. యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరం లోని నారాయణ స్కూల్ నందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ చైతన్య, నారాయణ, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు , తో పాటు అనేక పాఠశాలలు అనుమతులు లేకుండా విచ్చల విడిగా అడ్మిషన్లు నిర్వ హిస్తున్నాయన్నారు. విద్యార్థుల తో పాటు వారి తల్లితండ్రులను యాజమా న్యాలు మోసం చేస్తున్నాయన్నారు. ఇంత యధేచ్ఛగా అడ్మిషన్లు జరుగు తున్నా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో విద్యార్థుల ప్రాణాలు పోతున్న ముఖ్యమంత్రి, అధికారులు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థ లకు వత్తాసు పలుకుతూన్నారని ప్రభుత్వం పై ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి అనుమతులు రాకముందే ముందస్తుగా ప్రైవేట్ విద్యాసంస్థలు అడ్మిషన్ల కార్యకలాపాలు నిర్వహిస్తున్నా సంబంధిత అధికారులు కనీసం తనిఖీలు చేయడం లేద న్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు ముదుపు లు తీసుకొని అనుమతులు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక బ్రాం చ్కి అనుమతి తీసుకొని దానిపేరుతో రెండు మూడు బ్రాంచిలను నిర్వహిస్తున్నారన్నారు. అనుమతి ఒక చోట తరగతుల నిర్వహణ మరొక చోట చేస్తున్న విద్యాసంస్థలపై అధి కారులు చర్యలు తీసుకోవాలన్నారు. కళాశాలలకు అనుమతి రాకముందే అడ్మిషన్లు నిర్వహిస్తూ లక్షలాది రూపాయలు ఫీజు లు వసూలు చేస్తున్నారని తెలిపారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు చేస్తున్న ఫీజుల దోపిడీని అరికట్టడంలో ప్ర భుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అనుమతి లేని ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న విద్యాసంస్థలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. అధిక ఫీజులు వసూలు చేసే విద్యాసంస్థలపై ప్రత్యక్ష ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

# క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలి

**వనం నాగయ్య, కెరటం న్యూస్**



నేటి యువత చదువుల్లో రాణిస్తూనే క్రికెట్ క్రీడలో కూడా సముచిత ప్రాధాన్యతను పొందుతూ... అంతర్జాతీయ స్థాయి గుర్తింపు కోసం కృషి చేసినపుడే ప్రత్యేక గుర్తింపు వస్తుందని తద్వారా క్రీడలకు ప్రాధాన్యత పెడుతుందని ఖమ్మం జిల్లా యువజన క్రీడల అధికారి టీ. సునీల్ రెడ్డి అన్నారు.. శనివారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో రాజీవ్ మెమోరియల్ టోర్నమె%శీ%ట్ 17 వ ట్రోఫీ పేరుతో కొనసాగుతున్న సీనియర్ క్రికెట్ క్రీడాకారుల మ్యాచ్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.. ప్రస్తుత గ్రామీణ క్రీడాకారులే రేపటి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చి దిద్దబడాలని ఆయన ఆకాంక్షించారు..భవిష్యత్ లో మన దేశం తరపున కూడా అదే విధంగా యువత కృషి చేయాలని వారు అభిలషించారు... ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాము చదువుకునే రోజుల్లో నుంచి నేటి వరకు తాము కూడా క్రీడా ప్రేమికులమేనని, యువత క్రికెట్, ఇతర జాతీయ స్థాయి క్రీడలలో చురుకుగా పాల్గొంటేనే అన్ని రంగాల్లోనూ రాణించవచ్చు అని వారు ఉద్ఘాటించారు. క్రీడాస్ఫూర్తితో ఆడుతూ..పలువురికి ఆదర్శంగా నిలువాలని కోరారు.. తొలుత ముఖ్యఅతిథులకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు మహమ్మద్ మతీన్, జర్నలిస్ట్ జానిపాషా, సీనియర్ క్రీడాకారిణి అంజలిలు, పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. గెలుపొందిన విజేతలకు బాబురావు జ్ఞాపకార్థంగా రూలింగ్ ట్రోఫీని అందజేయ బడుతుందని మతీన్ పేర్కొన్నారు..

# చివరి వరకు పోరాడితే గెలుపు సులువే...

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- టెన్నిస్ క్రీడ మనిషిలోని నైపుణ్యతను, క్రీడాస్ఫూర్తిని చాటుతుంది
- ఆల్ ఇండియా ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ ను టాస్ వేసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్







**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఓటమి అంచు వరకు వెళ్లి కూడా పట్టుదలతో ప్రయత్నిస్తే చివరికి విజయం సాధించవచ్చనే స్ఫూర్తి మనకు టెన్నిస్ క్రీడా ఇస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో ఖమ్మం జిల్లా టెన్నిస్ అసోసియేషన్ (కే.డి.టి.ఏ.) అధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆల్ ఇండియా ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ ను శనివారం జిల్లా కలెక్టర్ టాస్ వేసి ప్రారంభించారు. సర్దార్ పటేల్ స్టేడియం చుట్టూ తిరిగి కలెక్టర్ సౌకర్యాలను, టెన్నిస్ కోర్టులను పరిశీలించారు. టోర్నమెంట్ నిర్వాహకులతో మాట్లాడి ఏర్పాట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని వారితో కలిసి కలెక్టర్ ట్రయల్ మ్యాచ్ ఆడి తనకు క్రీడల పట్ల ఉన్న మక్కువను ప్రదర్శించి ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మొట్టమొదటి సారిగా జాతీయ స్థాయి టెన్నిస్ క్రీడా పోటీలకు ఖమ్మం వేదికైందని అన్నారు. మంచి కోర్టు, అహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేసుకోవడం మన జిల్లాలో ఉన్న టెన్నిస్ అసోసియేషన్ చిత్తశుద్ధికి నిదర్శనమని కలెక్టర్ ప్రశంసించారు. రాబోవు రోజుల్లో మరింతగా మన క్రీడా స్ఫూర్తి చాటుకునే లాగా టెన్నిస్ క్రీడను అభివృద్ధి చేసుకుందామని అన్నారు. టెన్నిస్ తనకు చాలా ఇష్టమైన క్రీడ అని అన్నారు. ఖమ్మంలో టెన్నిస్ కోర్టు నిర్వహణ చాలా బాగుందని, ఇక్కడ పిల్లలకు టెన్నిస్ లో మంచి శిక్షణ అందిస్తున్న కోచ్ లు ఉండటం మనందరి అదృష్టమని అన్నారు. టెన్నిస్ క్రీడ ద్వారా మంచి ఫిజికల్ ఫిట్ నెస్, మెంటల్ స్టేబిలిటీ లభిస్తాయని అన్నారు. టెన్నిస్ క్రీడలో ఎటువంటి పరిస్థితుల్లో నుంచైనా విజయం సాధించవచ్చని, 5 సెట్లలో రెండు సెట్లు కోల్పోయి మూడవ సెట్ లో చివరి పాయింట్ దగ్గర నుంచి పోరాడీ విజయం సాధించిన మ్యాచ్ లు అనేకం ఉన్నాయని, ఫెదరర్, నాథల్, జకోవిచ్ లాంటి క్రీడాకారులు అనేక సార్లు ఓడిపోయే పరిస్థితుల నుంచి విజయం సాధించారని కలెక్టర్ తెలిపారు. మన జీవితంలో కూడా ఎటువంటి పరిస్థితులు వచ్చిన నిబద్ధతతో, నిజాయితీగా ఉంటూ ఓటమి ఒప్పుకోకుండా చివరి వరకు పట్టు వదలకుండా మన పని చేస్తే తప్పనిసరిగా విజయం సాధిస్తామని, ఆ స్ఫూర్తి మనకు టెన్నిస్ క్రీడ అందిస్తుందని కలెక్టర్ విద్యార్థులకు తెలిపారు. టెన్నిస్ క్రీడ ఆడుతున్న సమయంలోనే పోటీ ఉంటుందని, గేమ్ ముగిసిన తర్వాత గెలుపు, ఓటములతో సంబంధం లేకుండా క్రీడా స్ఫూర్తి ప్రతి ఒక్కరు పాటించాలని కలెక్టర్ సూచించారు. డబుల్స్ గేమ్ ద్వారా



ఇద్దరు క్రీడాకారుల మధ్య సమన్వయం ఎలా ఉండాలో మనకు తెలుస్తుందని అన్నారు. భారతదేశం నుంచి మరో లియాండర్ పేస్, సానియా మీర్జా లాంటి టెన్నిస్ క్రీడాకారులు రావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఆర్థికంగా సూపర్ పవర్ అవడంతో పాటు క్రీడలలో కూడా భారతదేశం మరింత రాణించాలని అన్నారు. జీవితంలో విద్యార్థులు క్రీడలు, చదువు, కుటుంబం, ఫ్రెండ్స్ అందరినీ బ్యాలెన్స్ చేస్తూ ఉండాలని కలెక్టర్ సూచించారు. మొదటి జాతీయ మ్యాచ్ ను కర్ణాటకకు చెందిన ఆర్యన్ మెహతా, మహారాష్ట్రకు చెందిన ఆదిత్య రానావడే అనే ఇద్దరు క్రీడాకారుల మధ్య తొలి మ్యాచ్‌ను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ టాస్ వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, ఏసీపీ కుమారస్వామి, ట్రాఫిక్ సిఐ సాంబశివరావు, టెన్నిస్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు చల్లపల్లి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి డా. అనిల్ కాసినేని, ట్రెజరర్ కాంపాటి సత్యనారాయణ, చీఫ్ రిఫరీ ప్రవీణ్ నాయక్, కాళ్ల పాపారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేష్, కాళ్ల సూర్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి




**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, భారతదేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి వర్యులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి 67 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించనైనది, మొదట మౌలానా గారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ అసలు పేరు “మొహియుద్దిన్ అహ్మద్” అబుల్ కలాం అనేది వారి బిరుదుఅని, ఆజాద్ వారి కులం పేరని,వారి పేరు మౌలానా అబుల్ కలాం ఆజాద్‌గా మారిందని, వారు స్వాతంత్ర్య పోరాట వీరులలో ఒకరని, బహుభాషా పండితులని , వారు విద్యాశాఖా మాత్యులుగా 11 సంవత్సరములు పని చేశారని, వారు విద్యాభివృద్ధికి చేసిన సేవలు మరువరానివని అని వారు చూపిన బాటలో పయనించడమే మనం వారికిచ్చే ఘన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా OBC సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, బోయిన వేణు, కార్పొరేటర్లు పల్లెబోయిన భారతిచంద్రం, మదూరి ప్రసాద్, చామకూరి వెంకటనారాయన,నగర OBC,INTUC,ST సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, నరాల నరేష్, దేవత్ శంకర్ నాయక్, ఫజల్, జహీర్ భాయ్, సంపటం నరసింహారావు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల అంజనీకుమార్, భూక్యా సురేష్ నాయక్, గడ్డం వెంకటయ్య, పర్వత శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోజెడ్ల సత్యనారాయణ,ఆత్మ కమిటీ డైరెక్టర్ తూములూరి లక్ష్మీనరసింహారావు, బండి నాగేశ్వరరావు, కిలారి వెంకటరమణ,పుల్లారావు, పాషా, మొహిద్దిన్, యాస శ్రీశైలం, కలిమెల భద్రయ్య, ఉరుకొండ చంద్రిక, భవాని, లక్ష్మి, చల్లా ప్రతిభారెడ్డి, రమాదేవి, జ్యోతి, మదూరి సైదారావు, ఫరీద్ ఖాద్రి, నారపోగు సుదర్శన్,బొమ్మ ఉదయ్, జాని, బచ్చలికూరి నాగరాజు, చారి తదితర నాయకులు పాల్గొన్నారు.

# నూనె గింజల ఎగుమతి చేసే రాష్ట్రంగా ఎదుగుదాం

**మంత్రి తుమ్మల**



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

భారత దేశానికి నూనె గింజలు ఎగుమతి చేసే స్థాయికి తెలంగాణ రాష్ట్రం ఎదగాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అకాంక్షించారు. శనివారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ వనపర్తి జిల్లాలో పర్యటిస్తున్నారు. వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం,వెల్టూరు మోజెర్ల గ్రామాలలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి, రూ. 8.38 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 10 వేల మెట్రిక్ టన్నుల వ్యవసాయ గోదాముల నిర్మాణ పనులకు, కొత్తకోట మండలం సంకిరెడ్డి పల్లి శివారులో రూ.200 కోట్ల అంచనా వ్యయంతో ఆయిల్ ఫామ్ ప్రాసెస్సింగ్ యూనిట్ నిర్మాణ పనులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నా రెడ్డి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి, తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సంకిరెడ్డి పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాతోడుతూ రైతులు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను వినియోగించుకొని ఆయిల్ ఫామ్ సాగులో వనపర్తి జిల్లా నెంబర్ గా నిలిచేలా రైతులు ఆయిల్ ఫామ్ తోటలను ఎక్కువ మొత్తంలో సాగు చేయాలని సూచించారు. వ్యవసాయదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా నిలబడుతుం దని భరోసా కల్పించారు. పాలమూరు నల్లమల బిడ్డ రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి కావడం ఇక్కడి ప్రజలు చేసుకున్న అదృష్టం. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కోసం రేయింబవళ్లు కష్టపడుతున్నారని చెప్పారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యవసాయం సాగునీటి రంగాలని బలోపేతం చేసేందుకు పేద బడుగు బలహీన కర్షక వర్గాల ప్రజలను అభ్యున్నతి చేసేందుకు ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేందుకు పరితపిస్తున్నారని అన్నారు. మునుపెన్నడూ లేని విధంగా మాట ఇచ్చి మొదటి సంవత్సరంలోనే 40,000 కోట్లతో రైతులకు రుణమాఫీ రైతు భరోసా రైతు బీమా పథకాల ద్వారా రైతుల జేబుల్లో డబ్బులు జమ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని పునరుద్ఘాటించారు. రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి రక్షించుకొని సంరక్షించుకుంటూ అభివృద్ధిని కొనసాగించుకుని బాధ్యత ప్రతి కాంగ్రెస్ మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధుల ప్రజలపై ఉందన్నారు. సంకిరెడ్డిపల్లి గ్రామ శివారులోని తండావాసులకు ఆయిల్ ఫామ్ లో అధిక ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తండావాసులకు ఇబ్బంది కలిగేలా ప్రభుత్వం ప్రవర్తించదని వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఆయిల్ ఫామ్ కంపెనీని నిర్మిస్తామని అన్నారు.

# ఏండ్ల తరబడి సమస్యలుంటే టీచర్లు ఎలా పనిచేస్తారు?

- ఉపాధ్యాయుల ఇబ్బందులను గాలికొదిలేసిన సంఘాలు
- బీసీ బిడ్డగా నన్ను ఆదరించండి.. అన్నింటినీ పరిష్కరిస్తా
- బీజేపీ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య

**సిద్దిపేట బ్యూరో, కెరటం న్యూస్**

టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్ల ప్రచారంలో భాగంగా బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య బిజెపి సిద్దిపేట జిల్లా శాఖ నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో జిల్లా సంఘం బాధ్యులు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్క కొమరయ్య మాట్లాడుతూ.. బిజెపి అభ్యర్థిగా ఒక బీసీ బిడ్డగా ఈసారి ఎన్నికల్లో నన్ను గెలిపిస్తే ఖచ్చితంగా టీచర్ల సమస్యల పరిష్కారానికి ముందుంటానని హామీనిచ్చారు. గతంలో గెలిచిన ఎమ్మెల్సీలు ఎవరు కూడా టీచర్ల సమస్యలు పట్టించుకోకుండా ప్రభుత్వానికి తొత్తులుగా మారారని మల్క కొమరయ్య ఆరోపించారు. డబ్బులు పెట్టి సీట్లు కొనుక్కునే అభ్యర్థులు కూడా నన్ను విమర్శిస్తారా? గత 40 ఏళ్లుగా విద్యావ్యవస్థలో నేనున్నా. టీచర్ల సమస్యలు అన్నీ తెలుసు. మీలాగా గెలిచిన తర్వాత సొంత ప్రయోజనాల కోసం టీచర్ల సమస్యలను గాలికి వదిలేయను. గెలిచిన తర్వాత కచ్చితంగా టీచర్లకు అందుబాటులో ఉండి ప్రతి ఒక్క సమస్య పరిష్కార దిశగా కృషి చేస్తానని చెప్పారు.